పెదవలసలో పొలం పిలుస్తోందిలో రైతులకు అవగాహన

విశాలాంధ్ర-జీకే వీధి : మండలంలో పెదవలస, పంచాయతీల గ్రామాల్లో పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం సర్పంచ్ పాంగి కృష్ణారావు, వైస్ ఎంపీపీ సప్పగిడ్డ ఆనందరావు,, మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు సేంద్రియ ఎరువులు వేసుకోవాలని, సకాలంలో కలుపుతీత వలన వరి పంట మంచి దిగుబడి వస్తుందన్నారు. వరి తెగుళ్ల వాటి నివారణ పై రైతులకు సూచనలు సలహాలు చేశారు. వైస్ ఎంపీపీ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందిస్తుందని దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారి సూచనలు సలహాలు రైతులు పాటిస్తే వరి మంచి దిగుబడులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పంద్ర నూకరాజు, పోతురాజు మోహన్‌రావు, రైతులు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే కూటమి లక్ష్యం

విశాలాంధ్ర-అనంతగిరి : రాష్ట్రంలో పల్లెలు పచ్చగా ఉంటే అప్పుడే పూర్తి అభివృద్ధి జరిగినట్లుగా భావిస్తూ కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పల్లె పండగ అనే కార్యక్రమం నిర్వహిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలుకు శంకుస్థాపన చేస్తున్నారు ఇందులో భాగంగా అనంతగిరి మండలంలో మంగళవారం కొత్తూరు చిలకలగడ్డ కాశీపట్నం పంచాయతీలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన నిర్వహించారు. ఆయా పంచాయతీ సర్పంచులు కార్యదర్శులు నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అంటిపర్తి బుజ్జిబాబు ముఖ్య అతిథిగా పాల్గొని నిర్వహించారు ఈసందర్భంగా మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం గత ప్రభుత్వ మాదిరిగా పల్లెలను పట్టించుకోకుండా ఉండని పరిస్థితి లేదని తప్పనిసరిగా పల్లెలు అభివృద్ధి చెందుతే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే దృష్టితో ప్రతి పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు మంజూరు చేశారని తెలిపారు కొత్తూరు పంచాయతీలో ఉపాధి హామీ నిధులు 32 లక్షల ఖర్చు చేసి డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నట్లు అలాగే చిలకల గడ్డ పంచాయతీ దాసరి తోట గ్రామంలో ఉపాధి హామీ నిధులతో రెండు లక్షల 30 వేలు తో మినీ గోకులం కాశీపట్నం పంచాయతీలో పల్లవలసి గ్రామంలో 43 వేల రూపాయలు తో ఫారం ఫండ్ చేపడుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి వరలక్ష్మి, సచివాలయ సిబ్బంది, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ మదీనా, కొత్తూరు సర్పంచ్ సీతయ్య, ఉపసర్పంచ్ నరేంద్ర, కాశిపట్నం ఎంపీటీసీ సన్యాసిరావు, మాజీ సర్పంచ్ దేవుడు, చిలకలగెడ్డ సర్పంచ్ అప్పారావు, కూటమి నాయకులు మొష్య జోగులు, తడబారిక ఆనందరావు, బిడ్డ లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ సారా దొన్ను, కృష్ణ, గుజ్జలి రామునాయుడు పుష్పానందం ఎర్రిబాబు దాలేమ్మా తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం చూపిన మార్గం భావితరాల భవిష్యత్తుకు బాట

ఘనంగా డా.ఎ.పి.జె అబ్దుల్ కలాం జయంతి

విశాలాంధ్ర-చింతపల్లి : మాజీ రాష్ట్రపతి దివంగత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని మంగళవారం చింతపల్లిలో చేయూత వారియర్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించిన చేయూత వారియర్స్ ట్రస్ట్ చైర్మన్ దూనబోయిన రమణ అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలను గుర్తు చేసుకుని, ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలాం చెప్పిన మాటలు, చూపిన మార్గం భావితరాల భవిష్యత్తుకు బాట అన్నారు. మన జననం ఓ సాధారణమైనదే కావచ్చు కానీ, మన మరణం మాత్రం ఓ చరిత్రను సృష్టించేదిగా ఉండాలి అనే తూటా వంటి మాటలను ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం ప్రధాన కార్యదర్శి పెదిరెడ్ల బేతాలుడు, ట్రస్టు సభ్యులు ఇమ్మంది మోదగిరి, సాగిన జగన్ పంతులు పాల్గొన్నారు.

సేవ్ ది చైల్డ్ గర్ల్‌పై యువతకు అవగాహన

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవ్ ది గర్ల్ చైల్డ్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని నీలిమ పాల్గొని బాలికలకు, బాలురకు అవగాహన పరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు బాలురుతో ఏ విధంగా ప్రవర్తించాలి. సమాజంలో బాలురు యుక్త వయస్సులో వచ్చేటప్పుడు ఏవిధంగా చిన్నారి బాలికలు, యువతులు, మహిళలు, వివాహితలు, గృహిణిలు, మహిళా వృద్ధులకు పట్ల ఎలా మెలగాలి అనే అంశం సిడిపిఓ వివరించారు. బాలురు యువకులుగా మార్పు చెందినప్పుడు, బాలికలు యువతులు గా పరిణతి గల వారుగా మార్పు చెందినప్పుడు ఎటువంటి పాత్రను సమాజంలో పోషించాలి అనే అంశం ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం. వి.స్వామి నాయుడు, స్త్రీ శిశు సంక్షేమ అధికారులు, సిబ్బంది పోతంగి సచివాలయం మహిళా పోలీసులు కళాశాల అధ్యాపకులు వై.బి.వి.ఎస్. చంద్రశేఖర్, శ్రీ జి. అప్పలనాయుడు, కమల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జడ్‌పి హైస్కూల్‌ను ఐటిడిఎ పిఓ ఆకస్మిక తనఖీ

విశాలాంధ్ర - చింతూరు : చింతూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించి తనికి నిర్వహించారు. విద్యార్థులతో మాట్లాడారు. ఈసందర్భంగా విద్యార్థులకు సలహాలు సూచనలు ఇవ్వడం ఇందులో భాగంగా కొద్దిసేపు టీచర్‌గా విద్యార్థులకు పాఠాలు బోధించి ప్రశ్నలు అడిగి సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులను అభినందించి తన పెన్ను బహుమతిగా ఇవ్వడం జరిగింది. విద్యార్థులకు క్రికెట్ కిట్ ఇస్తానని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు కె.బాలకృష్ణ, ఉపాధ్యాయులు రమేష్, సుబ్బయ్య, పెన్టమ్మ, భద్రయ్య, రత్తయ్య, రాజు, నాగరాజు, జయ, మహాలక్ష్మీ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

చెక్కలమద్దిలో పల్లె పండుగ వారోత్సవాలు

విశాలాంధ్ర-జికే విధి : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన పల్లె పండుగ పంచాయతీల అభివృద్ధికి వరమని దారకొండ సర్పంచ్ నడిగట్ల రాజు అన్నారు. పల్లె పండుగ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా చెక్కల మద్ది గ్రామంలో ట్ర గార్డ్ ట్రంచెస్ ఆ పంచాయతీ సర్పంచ్ రాజు, ఎంపీటీసీ మాడి రామన్న, అలాగే కూటమి నాయకులు భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్రీ ఆధ్వర్యంలో జాతీయ మహిళా రైతు దినోత్సవం

విశాలాంధ్ర-దుంబ్రిగూడ: సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్ ఆధ్వర్యంలో జాతీయ మహిళా రైతు దినోత్సవాన్ని లైగండ పంచాయితీ గ్రామ రచ్చబండలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పంచాయతీ పరిధి గ్రామల మహిళా రైతులతో సిపిఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో సమావేశమై ఆదర్శవంతమైన (ప్రకృతి) వ్యవసాయం చేస్తున్న నలుగురి మహిళలను గుర్తించి ప్రోత్సాహక బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ సమన్వయకర్త హెచ్ .బి. గా సి నాయుడు మాట్లాడుతూ మన ఆదివాసీ ప్రాంతాల్లో మనం తిఅంటున్న తిండిని ఉత్పత్తి ని చేస్తున్నది ఎక్కువ గా మహిళలేనని ప్రొద్దున లేచి నప్పటి నుంచి పొద్దు కుంగే వరకు గంటల తరబడి పొలంలోపని చేస్తున్న అత్యధిక శ్రమలో మహిళలే కీలకమని ఆయన చెప్పారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక మహిళలే అయితే రైతు అనే ప్రస్తావన వచ్చినపుడు మగవారినే అన్నదాతలుగా గుర్తించడం జరుగుతుందన్నారు.కష్టించి సమాజం లో భూమి తదితర ఉత్పత్తి వనరులు పురుషుల చేతిలో ఉండటం, మహిళకు వాటిపై యాజమాన్యం లేకపోవడం వల్ల మహిళకు గుర్తింపు లేకుండా పోతుందన్నారు. మన దేశంలో వ్యవసాయం రంగంలో 60-75%పనులు మహిళలే చేస్తున్నప్పటికి వారికీ రైతులుగా గుర్తింపు లేదన్నారు. దీనితో ప్రభుత్వం వైపు నుంచి జరుగుతున్నా వ్యవసాయ పరిశోధన, శిక్షణ, విస్తరణ, పంట రుణాలు, సబ్సిడీలు, పంటభీమా, మార్కెటింగ్ సదుపాయం వంటి మద్దతు వ్యవస్థలు మహిళలకు అందడం లేదన్నారు. వ్యవసాయన్ని, గ్రామీణ అభివృద్ధి ని, పరిపుష్టం చేసి ఆహార భద్రతను పెంపొందించి గ్రామీణ పేదరికన్ని నిర్మూలించడంలో ఆదివాసీ మహిళలతో సహా గ్రామీణ మహిళాలు వహిస్తున్న కీలకమైన పాత్రను కొనసాగిస్తున్న కృషిని గుర్తించడానికి ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం అక్టోబర్ 15వ గ్రామీణ మహిళా రైతు దినోత్సవం గా జరుపుకోవాలని 2007లో తీర్మానించింది అన్నారు. భూమి హక్కులు కోల్పోయిన గ్రామీణ ఒంటరి మహిళలు వ్యవసాయం పై ఆధారపడి బ్రతుకుతూ ప్రభుత్వం నుంచి రైతు బంధు, రైతు భీమా తదితర పథకాలు అందటం లేదని, ఈ నేపథ్యంలో మహిళా రైతులు ఈ అక్టోబర్ 15వ తేదిని తమ గుర్తింపును, వనరులపై హక్కును, సాధించుకునే దినంగా పట్టుదలతో ఎక్కడికక్కడ జరుపుకోవాలి. ఈ జాతీయ మహిళా రైతు దినోత్సవాన్ని వ్యవసాయానికి వెన్నెముకగా వున్నా మహిళా వ్యవసాయ కూలిల సాంఘిక భద్రత హక్కులను ప్రతిపాదన చేస్తూ జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ టి.శాంతి ఏవో నీలవేణి ఎంపీటీసీ రామారావు సిపి హెప్ ప్రోగ్రాం అధికారి నాగమణి వెలుగ వివోఏ బాలకృష్ణ ఏపీ సీఎం ఎఫ్-ఐ సి ఆర్ పిలు చంద్రదాస్, నాగేశ్వరావు, శ్రీను ఏఏఎస్ఆర్ఆర్, ఎఫ్‌పిఓ సత్యారావు వీడి వీకే మహిళా ప్రతినిధులు మహిళ రైతులు తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల వాడకం ఆరోగ్యానికి హానికరం

మనం సేవా సొసైటీ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్‌పై ర్యాలీ

విశాలాంధ్ర-చింతపల్లి : మత్తు పదార్థాల వాడకం ఆరోగ్యానికి హానికరమని మండల విద్యాశాఖ అధికారి పనసల ప్రసాద్ అన్నారు. మనం సేవా సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మత్తు పదార్థాల వినియోగం వాటి వలన కలిగే అనర్ధాలపై స్థానిక హనుమాన్ కూడలి నుంచి పాత బస్టాండ్ లోని గాంధీ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. గాంధీ సెంటర్లో మానవహారం నిర్వహించి మత్తు పదార్థాల వినియోగాన్ని నిరోధించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం మానవజాతి మనుగడకు తీవ్ర అవరోధంగా తయారయిందన్నారు. మనం సేవా సొసైటీ చైర్మన్ గౌతమ్ నరేంద్ర మహర్షి మాట్లాడుతూ సమాజంలో డ్రగ్స్ వినియోగం తగ్గించాలనీ, మత్తు పదార్థాల వలన కలిగే అనర్ధాలను వివరించారు. ఉపాధ్యాయురాలు గిడ్డి వరలక్ష్మి మాట్లాడుతూ నేటి యువతదే రేపటి భవిత అన్నారు. ప్రస్తుతం యువత మత్తుకు బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, అవగాహన లేకనే యువత మత్తుకు బానిసలు అవుతున్నారన్నారు. మత్తు పదార్థాల వాడకం వలన కలిగే అనర్థాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. మనం సేవా సొసైటీ ద్వారా ఇటువంటి కార్యక్రమాలు చేస్తుండడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంచాయతీ రాజ్ యాక్ట్‌పై ఉప సర్పంచ్, వార్డు మెంబర్లకు శిక్షణ

విశాలాంధ్ర-జీకే విధి : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఉప సర్పంచ్, వార్డు మెంబర్లకు పంచాయతీ రాజ్ 1994 యాక్టు ప్రకారం శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ప్రతి గ్రామపంచాయతీ నుంచి ఇద్దరు వార్డు మెంబర్లకి ఒక ఉప సర్పంచ్ కు గ్రామపంచాయతీలో సాధారణ పరిపాలన 1994 పంచాయతీరాజ్ యాక్ట్ మీద అన్ని అంశాల మీద శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఈవోపీఆర్డి పాపారావు, రీంతాడా డిడిఓ అరుణ్ కుమారు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పార్వతీపురం మన్యం

మన్యం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిని కలిసిన వీరేష్ దేవ్

విశాలాంధ్ర - కురుపాం : పార్వతీపురం-మన్యం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా నియమితులైన వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడును మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా కురుపాం నియోజకవర్గంలో అభివృద్ధికి సహకరించాలని కోరారు. గొప్ప దార్శనికతగల మంత్రి అచ్చెన్నాయుడు సారధ్యంలో పనిచేయడం నాకు గొప్ప గౌరవంగా ఉంటుందని అన్నారు. మన్యం జిల్లా మరింత అభివృద్ధి బాటలో ముందుకు వెళ్తుందని విశ్వసిస్తున్నానన్నారు.

ఆదివాసీల అభివృద్ధి సాధనకు కృషి

ఐటిడిఎ పిఓ అశుతోష్ శ్రీవాస్తవ



విశాలాంధ్ర-కురుపాం : గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీల అభివృద్ధి సాధనకు కృషి చేస్తామని ఐటీడీఏ పిఓ అశుతోష్ శ్రీవాస్తవ అన్నారు. మంగళవారం మండలంలోని నీలకంఠాపురం పంచాయతీ చింతమానుగూడలో గిరిజన కళాక్షేత్రం&మినీ మ్యూజియంను ప్రారంభించారు. గిరిజన సంస్కృతిని పరిరక్షించడం, గిరిజన, జానపద కళలను ప్రోత్సహించేందుకు అన్ని రకాల ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. ఏజెన్సీలో గిరిజన యువత ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు అండగా ఉంటానని తెలిపారు. గిరిజన మ్యూజియంలో ప్రదర్శించిన గిరిజన జీవన విధానాలను ప్రదర్శించేందుకు ఆభరణాలు, వేట సాధనాలు, వంటగది ఉపకరణాలు, వనమూలికలను పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ మన్మధరావు, ఆదివాసీ గిరిజన నాయకులు రామకృష్ణ, చంద్రశేఖర్, నీలకంఠం, కడాయి, రామారావు, పలు స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల ఏర్పాటుకు కృషి : ఎమ్మెల్యే విజయ్‌చంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : నియోజకవర్గంలోని పట్టణ కేంద్రంలో మెడికల్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. మంగళవారం వెంకటరాయుడు పేట గ్రామంలో పల్లె పండగ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తనను ఎంతో ఆదరించి సహకరించి గొప్ప విజయాన్ని కట్టబెట్టిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉన్నానన్నారు. గ్రామానికి ప్రాధాన్యతిస్తూ అభివృద్ధి బాటలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. తాగునీరు, రహదారి సౌకర్యాలు పూర్తిస్థాయిలో కల్పిస్తానని అన్నారు. నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసేందుకు అధికారులు ప్రభుత్వ సహకారంతో ముందుకు వెళుతున్నానన్నారు. మెడికల్ కళాశాల, పార్వతీపురానికి బైపాస్ రోడ్డు నిర్మాణానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ ముందుకు వెళుతుందని ఎమ్మెల్యే వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల సంక్షేమం ఒకవైపు రాష్ట్ర అభివృద్ధి మరోవైపు రెండు కళ్ళుగా భావించి మంచి ఆలోచనలతో ముందుకు వెళ్తున్నారన్నారు. ప్రభుత్వం పల్లీల అభివృద్ధి కోసం మళ్ళీ పండగ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని ఎమ్మెల్యే వివరించారు. ఈకార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం, వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-సీతంపేట : మండలంలో మధ్యాహ్న భోజనం, వంట కార్మికుల సమస్యలు, స్కూల్ శానిటేషన్ వర్కర్స్ సమస్యలు పరిష్కారం చేయాలని, వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు డిమాండ్ చేశారు. సిఐటియు కార్యాలయం ఆవరణంలో జరిగిన మధ్యాహ్నం భోజనం, కార్మిక సంఘం,స్కూల్ శానిటేషన్ వర్కర్స్ సమావేశంలో, ఆయన మాట్లాడుతూ బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ బడ్జెట్ పెంచాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కనీస వేతనాలు అమలు చేయాలని ,ప్రమాద బీమా వర్తింప చేయాలని, రాజకీయ జోక్యం అరికట్టాలని, కార్మికుల సమస్యలు పరిష్కారానికి ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏపీ మధ్యాహ్నం భోజనం కార్మిక సంఘం సీతంపేట మండలం కార్యదర్శి ఎన్ రౌయ్య భారీ, వి.చామంతి ఎం.విలాసవతి, స్కూల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు పి. రమాదేవి, బి రోజా మని, వీ. ప్రశాంతి, టి. అంజలి, పి. వరలక్ష్మి, ఎం. సరస్వతి, ఎస్. సంతోషి తోపాటు స్కూల్ స్లీపర్స్ వంట కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

జీఓ 114ను పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-సీతానగరం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కాంట్రాక్టు లెక్చరర్లకు శుభం జరగాలని కోరుతూ ఆగిపోయిన యాక్ట్ 30 జీవో నెంబర్ 114ను పునరుద్ధరించాలని కోరారు. కాంట్రాక్టు లెక్చరర్లకుశుభం జరగాలని పసుపు రిబ్బన్లు ధరించి ప్రభుత్వానికి వినయపూర్వకముగా వారిఅర్ధించారు. ఈకార్యక్రమము ప్రభుత్వానికి వ్యతిరేకము కాదని మాకు శుభం చేయమని వేడుకుంటున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంట్రాక్ట్ లెక్చరర్లు అల్లాడరామారావు, దాసరి రామకృష్ణ, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు అండగా ఏఐటీయూసీ : సిద్ధాబత్తుల, బలగ

విశాలాంధ్ర-సాలూరు: అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి అండగా నిలిచి పోరాటం చేస్తుందని ఏఐటియుసి నాయకులు సిద్ధాబత్తుల రామచంద్రరావు, బలగ రాధలు అన్నారు. మంగళవారం స్థానిక వైటీసిలో అంగన్‌వాడీల సమావేశంలో అంగన్వాడీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. విధి నిర్వహణలో అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. అనేక కార్మిక సమస్యలను పరిష్కరించిన చరిత్ర ఏఐటియుసికి ఉందన్నారు. ఎపి అంగన్‌వాడీ ఉద్యోగుల సంఘం ఏఐటియుసి అనుబంధ సంఘంగా నడుస్తుందని సంఘ అధ్యక్షురాలు బలగ రాధ చెప్పారు. ఉద్యోగ కార్మిక సంఘాలు ఈ ప్రభుత్వము మీద ఎన్నో ఆశలు పెట్టుకొని గత ఎన్నికల్లో బలపరచి గెలిపించారని, ఆ నమ్మకం నిలబెట్టుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కరించేందుకు నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఐటియుసి నాయకులతో పాటు అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పల్లె పండుగ ఎంతో దోహదం

ఎమ్మెల్యే విజయ్‌చంద్ర

విశాలాంధ్ర-సీతానగరం : గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచన చేసి పల్లె పండుగ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని, అందుకు అవసరమైన సాంకేతికతను అందుబాటులోకి తెస్తున్నట్లు ఎమ్మెల్యే బోనేల విజయ్‌చంద్ర తెలిపారు. మంగళవారం మండలంలోని నిడగల్లు గ్రామంలో పల్లె పండగ కార్యక్రమానికి హాజరై నిడగల్లు-జగన్నాథపురం బిటిరోడ్డు నిర్మాణానికి, పోలినాయుడు ఇంటి నుంచి మిల్లు వరకు సిసీ రోడ్డులకు శంకుస్థాపన చేశారు. పల్లెలు అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. పల్లె పండగ కార్యక్రమాన్ని అమలు చేసి గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపీట వేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఆరుద్రమ, వైస్ ఎంపిపి సూర్యనారాయణ, మండల టీడీపీ అధ్యక్ష,కార్యదర్శులు పెంట సత్యం నాయుడు,రౌతుగోపాల్ నాయుడు, టీడీపి నాయకులు గాజాపు తాతబాబు మంగమ్మ, బర్ల వెంకట రమణ, జనసేన మండల అధ్యక్షుడు పాటి శ్రీనివాసరావు, టీడీపి నాయకులు రామకృష్ణ, తిరుపతి, రామినాయుడు బలగ శ్రీనివాసరావు, గుణుపూరు అన్నంనాయుడు, ఎంపిడిఓ త్రివిక్రమరావు తహశీల్దార్ ప్రసన్నకుమార్, జెఈ చంద్రమౌళి, మండల వ్యవసాయ అధికారి ఎస్ అవినాష్, వైద్యులు రాధాకాంత్, రామరావు, ఉపతహసిల్దార్ ఉమామహేశ్వరరావు, వెలుగు ఏపీఎం శ్రీరాముల నాయుడు, ఉపాధి ఏపిఓ భాను, గరికయ్య, కంకణాలపల్లి అరవింద్ కుమార్, బుడితి శ్రీనివాసరావు, సబ్బాన శ్రీనివాసరావు, ఇజ్జాడ రాంబాబు, తెంటు వెంకట అప్పలనాయుడు, ఉడమల సూర్యనారాయణ, ఏగిరెడ్డి భాస్కరరావు, రామక్రిష్ణ నాయుడు, రెడ్డి సింహాచలంనాయుడు, సోమిరెడ్డి రమేష్, నాగభూషణ రావు, శ్రీనివాసరావు, వంజరాపు గుంపస్వామినాయుడు, శ్రీరాములనాయుడు, మూడడ్ల వెంకట నాయుడు, వాకాడ పారినాయుడు, గాజాపు తాతబాబు, బర్ల వెంకటరమణ, గొట్టాపు అప్పారావు, తెంటు రామారావు, తేలు చంద్రశేఖర్, కొల్లి సురేష్, బొన్నాడ సత్యనారాయణ,సబ్బాన జగన్నాథం, మర్రాపు శంకరరావు, నీరస చంద్రశేఖరరావు జ్యోతి, కళ్యాణ బలరాం, పూడి శ్రీరాములు నాయుడు, పరిసినాయుడు,యాళ్ల రామినాయుడు, కంద్యాన రవీంద్రనాయుడు, బలగ ధనంజయనాయుడు, బూరాడ చిరంజీవి, బొమ్మినాయిని లక్ష్మణరావు, బోను శ్రీనివాసరావు, మీసాల వెంకటరమణ, సూరిబాబు, ఎన్.సతీష్, సాయి, జక్కు పకీరునాయుడు, మర్రాపు సత్యనారాయణ, తాన్న సత్యనారాయణ బొంగు సురేష్,మర్రాపు యోగేశ్వరరావు, తాన్న గుంపస్వామి, గుప్తాదిత్య పట్నాయక్, కర్రిశంకర్రావు నిడగల్లు సచివాలయ సిబ్బంది, టిడిపి బిజెపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

రీసర్వే పక్కాగా చేపట్టాలి

ఆకస్మిక తనిఖీలో జేసీ ఎస్.ఎస్.శోభిక

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లాలో రీసర్వే పక్కాగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక రెవిన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం సీతానగరం మండలం వి.బచ్చెంపేట గ్రామంలో రీ సర్వే కొరకు నిర్వహించిన గ్రామసభను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. రెవిన్యూ అధికారులకు ఈ సందర్భంగా పలు సూచనలు, మార్గదర్శకాలు చేశారు. అనంతరం మాట్లాడుతూ రెవిన్యూ రికార్డుల ప్రకారం భూహక్కుదారి పేర్లు సరిపోయినది లేనిదీ సరిచూసుకోవాలని అన్నారు. భూ యజమానులకు చెందిన సర్వే నెంబరులోని విస్తీర్ణం వివరాలు భూహక్కుదారులతో పాటు పక్క రైతులను అడిగి తెలుసుకోవాలని అన్నారు. రెవిన్యూ రికార్డులలోగాని, రైతుల పాసు పుస్తకాల్లో తప్పులు ఉన్నట్లయితే వాటిని సరిచేయాలని సూచించారు. అన్ని సక్రమంగా ఉన్నట్లు నిర్ధారణ అయిన పిదప వాటిని నిర్ధారించాలని జేసీ పేర్కొన్నారు. ఈక్రమంలో పలువురు రైతులు అందజేసిన దరఖాస్తులను ఆమె స్వీకరించారు. ఈపర్యటనలో మండల, రెవిన్యూ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జీవనోపాదులు పెరిగేలా కృషి చేయాలి : ఐటిడిఎ పీఓ అశుతోష్ శ్రీవాస్తవ

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్:- ఐటిడిఎ పరిధిలోని ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చర్యలు చేపట్టాలని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం వెలుగు, గిరిజన సంక్షేమం, తహసీల్దార్లు, పరిశ్రమల శాఖ అధికారులతో జీవనోపాధులు, భూ సమస్యల పరిష్కారంపై ఆయన ఛాంబరులో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పార్వతీపురం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలోని ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడాలని చెప్పారు. ఇందుకు అవసరమైన శిక్షణను ఇచ్చి, ఉపాధి అవకాశాలను కల్పించాలని చెప్పారు. వన్ ధన్ వికాస కేంద్రాలు మరింత వృద్ధి చెందేలా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పరిశ్రమలు, డిఆర్డిఎ - వెలుగు, గిరిజన సంక్షేమం తదితర శాఖల ద్వారా వివిధ కార్యక్రమాలను చేపట్టి, జీవనోపాధి కల్పించే దిశగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అలాగే ఐటిడిఎ పరిధిలో ఉండే భూముల్లో ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని, సమస్యలున్న చోట వాటిని పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో ఏపీఓ, ఏపీడీ, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ, తహసీల్దార్లు, పరిశ్రమల శాఖ ఏడీ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలి : సిఐ

విశాలాంధ్ర-చింతూరు : ఏజెన్సీ యువత చెడు వ్యాసనాలకి దూరంగా ఉండాలనీ. సీఐ దుర్గా ప్రసాద్ అన్నారు. మండలంలోని సరివెల గ్రామంలో జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, ఆదేశాల మేరకు, ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా, పర్యవేక్షణలో యువతకు పరివర్తన అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.యువత మావోయిస్టుల వైపు వెళ్ళకూడదని సూచించారు. గంజాయి, మత్తు పదార్ధాల జోలికి వెళ్లి జీవితాలు పాడు చేసుకోవద్దని చెప్పారు. ఆన్లైన్ యాప్స్, బ్యాంకింగ్ యాప్స్, రుణ యాప్స్ తో జాగ్రత్తగా ఉండాలన్నారు. గ్రామాల్లోకి కొత్త వ్యక్తులు సంచరిస్తున్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. అడవి జంతువుల కోసం లేదా పొలాలలు కాపాడుకునే ఉద్దేశ్యంతో విద్యుత్ ఉచ్చులు అమర్చితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు చిన్న వయస్సులో పెళ్లిళ్లు జరిపించవద్దని సూచించారు. ఈ సందర్భంగా యువతకు వాలీబాల్ కిట్ అందజేశారు.

కలెక్టర్ గారూ... మున్సిపాలిటీలపై దృష్టి సారించరూ..!

- ఇన్చార్జిల పాలనలో పార్వతీపురం, పాలకొండ
- నేటికీ భర్తీ కానీ విభాగ అధికారుల సీట్లు
- గాడి తప్పుతున్న పురపాలన

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: మూలిగే నక్క పైన తాటి పండు పడిన చందంగా తయారైంది జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిస్థితి.పేరుకే పెద్ద మున్సిపాలిటీలు అయినప్పటికీ ఏ మున్సిపాలిటీకి పూర్తి స్థాయిలో సిబ్బంది లేక ఇన్చార్జిల పాలనలో కాలక్షేపం చేస్తున్నాయి.ఒకసారి జిల్లాలోని మున్సిపాలిటీల వివరాలలోకి వెలితే జిల్లా కేంద్రంలో ఉన్న పార్వతిపురం పురపాలక సంఘం గ్రేడ్ వన్ స్థాయి నుంచి స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా హెూదా సంపాదించి నప్పటికీ ఆ హెూదాకు తగ్గ రీతిలో ఈ మున్సిపాలిటీకి సిబ్బంది లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతుంది.ఇటీవల జరిగిన ఉద్యోగుల బదిలీలలో ఇక్కడ కమిషనర్ గా విధులు నిర్వహించిన కోన శ్రీనివాస్ కు రాష్ట్ర సచివాలయానికి బదిలీ జరిగింది.ఈయన స్థానంలోకి శ్రీకాకుళం నగర కార్పొరేషన్ పరిధిలో సుడ విభాగంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్న సీహెచ్ శాంతి కుమారిని ఈ మున్సిపాలిటీకి కమిషనర్గా బదిలీ చేశారు. ఈ మున్సిపాలిటీకి ఆమె రావడానికి మొఖం చాటేస్తున్నట్టుగా సమాచారం.బదిలీ జరిగిన నుంచి నేటి వరకు ఆమె సెలవులోనే ఉన్నట్లు భోగట్ట. దీనితో ఈ మున్సిపాలిటీలో అసిస్టెంట్ ఇంజనీర్ సన్యాసిరావు ఇన్చార్జి కమిషనర్ బాధ్యతలు చేపట్టారు. ఈ మున్సిపాలిటీలో ఇంజనీరింగ్ విభాగంలోని డిప్యూటీ ఇంజనీర్ పి కిరణ్ కుమార్ ఆరోగ్య రీత్యా సెలవుపై వెళ్లడం జరిగింది. ఈ విభాగంలో నేటికీ రెండు ఇంజినీర్ అధికారుల సీట్లు భర్తీ కాలేదు. ఇక మున్సిపాలిటీకి ఆదాయాన్ని తెచ్చిపెట్టే ప్రణాళిక విభాగంలో ఉన్న ఒకే ఒక్క ప్రణాళిక విభాగ అధికారి అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు రావడంతో ఈ అధికారి ఆయన పలుకుబడితో విశాఖపట్నంనకు బదిలీ చేపించుకున్నారు. కానీ ఈయనను ఈ మున్సిపాలిటీ నుంచి రిలీవ్ చేసేందుకు జిల్లా అధికారులు సుముఖత చూపించకపోవడంతో ఈయన సెలవుపై వెళ్ళేరు.ఈయన స్థానంలో విశాఖపట్నం నుంచి ప్రమీలరాణిని టిపిఓగా ఈ మున్సిపాలిటీకి ఉన్నతాధికారులు బదిలీ చేశారు. ఆమె కూడా ఈమున్సిపాలిటీలో జాయిన్ అయ్యేందుకు అంత సుముఖముగా లేకపోవడంతో సెలవు పెట్టినట్లు సమాచారం. సాక్షాత్తు జిల్లా కలెక్టర్ కనుసన్ననలో ఉన్న స్పెషల్ గ్రేడ్ హెూదా కలిగిన మున్సిపాలిటీకే పూర్తిస్థాయి కమిషనర్, ఇంజనీర్లు పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు లేకపోవడం విద్దూరమని పట్టణ ప్రజలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇక గ్రేడ్ త్రి మున్సిపాలిటీ నుంచి గ్రేటు టు మున్సిపాలిటీగా హెూదా సంపాదించిన సాలూరు పురపాలక సంఘం పరిస్థితి చూస్తే ఈ మున్సిపాలిటీలో ఇటీవల జరిగిన బదిలీలలో కమిషనర్ గా సిహెచ్ సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించినప్పటికీ ఆయన ఆరోగ్య పరిస్థితి సహకరించక పోవడంతో ఈయన పూర్తిస్థాయిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించ లేకపోతున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఇక సిబ్బంది విషయానికి వస్తే ప్రధాన విభాగాలైన ఇంజనీరింగ్ విభాగంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్, పట్టణ ప్రణాళిక విభాగ అధికారి పోస్టు,శానిటరీ ఇన్స్పెక్టర్ పోస్టులు నేటికీ భర్తీ కాలేదు సరి కదా ఈ మున్సిపాలిటీ నుంచి ఇద్దరు సీనియర్ అసిస్టెంట్లు డిప్యూటేషన్ పై ఇతర మున్సిపాలిటీలకు వెళ్లడం జరిగింది. సాక్షాత్తు రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి ఉన్న మున్సిపాలిటీలోని పరిస్థితి కూడా ఈ విధంగా ఉందంటే

ఆ మున్సిపాలిటీ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక నగర పంచాయతీగా ప్రజలకు సేవలందిస్తున్న పాలకొండ నగర పంచాయతీలో కూడా పూర్తిస్థాయిలో కమిషనర్ లేక మేనేజర్ తుమ్మి జయరాం ఇంచార్జీ కమిషనర్గా బాధ్యతలు చేపట్టారు. ఈ నగర పంచాయతీలో అసిస్టెంట్ ఇంజనీరు లేక సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఆ నగర పంచాయతీలో అసిస్టెంట్ ఇంజనీర్ గా ఉద్యోగ బాధ్యతలు వెలగ పెట్టవలసి వస్తుంది.ఈ నగర పంచాయతీకి శానిటరీ ఇన్స్పెక్టర్, ప్రణాళిక విభాగ అధికారి అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టులలో ఎవరినీ భర్తీ చేయకపోవడంతో అభివృద్ధి కుంటుపడే పరిస్థితి నెలకొంది. మున్సిపల్ ఉద్యోగులు అధికంగా విశాఖపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం వంటి కార్పొరేషన్లలో ఉద్యోగాలు చేసేందుకు సుముఖత చూపిస్తున్నారే తప్ప గ్రేడ్ స్థాయి మున్సిపాలిటీలలో విధులు నిర్వహించేందుకు ఎందుకు ఆశక్తి కనపరచడం లేదని వందలాది పట్టణ ప్రజల ప్రశ్న. గ్రేడ్ స్థాయి కలిగిన మున్సిపాలిటీలలో ప్రతీ ఉద్యోగి తప్పకుండా కొంతకాలం పనిచేయాలన్న నిభందనను ఉన్నతాధికారులు ప్రవేశపెట్టాలని, ఇప్పటికైనా కలెక్టరు ఈ విషయంపై తక్షణమే స్పందించి పార్వతీపురం, సాలూరు, పాలకొండ మున్సిపాలిటీల్లో పూర్తి స్థాయిలో అధికారులను, సిబ్బందిని నియమించేలా చర్యలు తీసుకొని మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని మూడు మున్సిపాలిటీల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

పల్లె పండుగ - పంచాయితీ వారోత్సవాలు

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని పెద్ద మట్టపల్లి పంచాయతీకి చెందినఉమ్మడివరం గ్రామం మెయిన్ రోడ్డు నుంచి తమ్మయ్య పేటగ్రామం వరకు పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలు లో భాగంగా సిసి రోడ్డు 20 లక్షలు తో రహదారి మంజూరు అవటంతో మంగళవారం సర్పంచ్ వెట్టి లక్ష్మి ,ఎస్ ఆర్ జి ఈ ఎస్ ఏ వీవో, సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి భూమి పూజ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈ రహదారి వెంబడి రైతులు ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారని, పూర్తిగా రహదారి పాడైపోవడంతో రైతులకు ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉందని ఆసుపత్రులకు వెళ్లాలన్న మండలానికి ఎరువులు తెచ్చుకోవాలనిన నిత్యవసర సరుకులకు వెళ్లాలన్న ఇబ్బందికరంగా ఉందని ఆటోలు, ఇతర వాహనాలు తిరగలేని పరిస్థితి ఏర్పడిందని ఉపాధి హామీ పథకం నుండి 20 లక్షలు రూపాయలతో రోడ్డు నిర్మాణం చేపట్టడం వలన రైతులకు ప్రజలకు బాగుంటుందని ప్రజలు వాహనదారులు రైతులు ఇబ్బందులు తొలుగుతాయ ని రైతులు తమ పొలాలు పనులకు వెళ్లడానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సూర్య ప్రకాష్ రావు, ఎన్ ఆర్ జి ఈఎస్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

చింతూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పల్లె పండుగ గ్రామ పంచాయతీ వారోత్సవాలు ప్రారంభ మైనాయి. దీనిలో భాగంగా చింతూరు మండలం చింతూరు గ్రామ పంచాయతీ పరిధిలో నిమ్మలగూడెం గ్రామంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద తొమ్మిది లక్షల 50 వేల రూపాయల నిధులతో చెరువు నిర్మాణం కొరకు మంగళవారం పనులు ప్రారంభించడం జరిగింది. ఇన్చార్జ్ ఎంపీడీవో జి మోహన్ కొబ్బరికాయ కొట్టి పనిని ప్రారంభించారు .చింతూరు మండల ఏపీవో శ్యామ్ బాబు మాట్లాడుతూ ఆర్థిక ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు పని పూర్తి చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండల టీడీపీ అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు డి.వీ.ఎస్.ఎన్ రమణ రెడ్డి(చిట్టిబాబు), జన సేన మండల అధ్యక్షుడు మడివి రాజు, కూటమి నాయకులు సురేష్ చౌదరి, పొదిలా రామరావు, సయ్యద్ ఆసీఫ్,ముత్యాల శ్రీరామ్,మాజీ సర్పంచ్ సొడి శ్రీనివాస్, ఎన్ ఆర్ జి ఎస్ సిబ్బంది, నిమ్మల గూడెం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దుంబ్రిగూడ : మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వ పల్లెప్రగతికి శ్రీకారం చుట్టిందని టిడిపి మండల అధ్యక్షుడు తుడుము. సుబ్బారావు అన్నారు. మండలం లోని కొర్రా, కితలంగి, కించుమండ పంచాయతీ కేంద్రాల్లో పల్లెపండుగ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రజానిక అభీష్టం మేరకు అభివృద్ధి పనులకు భూమిపూజల కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టడం జరుగుతుందన్నారు. స్థానిక ఎంపీడీఓ ప్రేమ సాగర్ నేతృత్యాన జరిగిన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని కూటమి నాయకులు గిరిజన ప్రజానికానికి అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన పర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సుబ్బారావు, అచ్చమ్మ, అర్జున్, ఎంపీటీసీ సభ్యురాలు విజయ, కూటమి నాయకులు స్వామి, దన్నేశ్వరరావు, చినగెన్ను, బొంజుబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి : మండలంలోని జీయం వలస, కుందాడ పంచాయతీలలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఆయా సర్పంచ్ అయిన కారం వెంకటలక్ష్మి, కుండ్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గోకులం షెడ్ల నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ఉపాధి హామీ అధికారి రెడ్డి బాబు ఎం.పీ.టీ.సీ.కే సువర్ణ రాజు మారేడుమిల్లి మండల టి.డి.పి. అధ్యక్షుడు జి శేషు కుమార్, టి.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.రాజ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీఓ రెడ్డి బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కొరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా గోకులాల నిర్మాణానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు నిధులు మంజూరు చేయడం రైతులకు చేయూతనిచ్చి వారి అభివృద్ధికి కృషి చేయడంలో ముందుందన్నారు. రైతులు సక్రమంగా ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలన్నారు. మండల టిడిపి అధ్యక్షుడు మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం రైతులకు పల్లె పండుగ ద్వారా గోకులాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం ద్వారా రైతులకు ఎంతో లబ్ది చేకూరుతుందన్నారు. అదేవిధంగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీలకు నిధులు కేటాయించి పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. పంచాయతీలకు నిధులు కేటాయించడం ద్వారా పంచాయతీల్లోని పలు సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఎఎన్.ఆర్.జి.యస్ సిబ్బంది, కుందాడ ఉప సర్పంచ్ బి.రామారావు టిడిపి నాయకులు బి. మంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన భారతీయ ఆదివాసుల సమైఖ్య సభ్యురాలు గడుతూరి రామలక్ష్మి

విశాలాంధ్ర-అనంతగిరి : విశాఖపట్నం వచ్చిన శ్రీ జయంత్ చౌదరి, కేంద్ర స్కిల్ డెవలప్మెంట్ మరియు ఎంటర్ప్రెన్యూర్షిప్ మరియు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రిని కలిసినట్లు .రామలక్ష్మి గడుతూరి, కార్యవర్గ సభ్యురాలు, భారతీయ ఆదివాసుల సమాఖ్య, ఆంధ్రప్రదేశ్ తెలిపారు. పత్రికలతో మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాకు మరొక నవోదయ విద్యాలయ పాఠశాల మంజూరు చేయాల్సిన అవసరం ఉందని, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను కేంద్ర ప్రభుత్వం 2019 -2021 లో మంజూరు చేసినప్పటికీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా మంజూరు అయినటువంటి స్కూల్స్ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని వాటి పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. డోర్నాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ శాశ్వత భవనంలో నడుస్తున్నప్పటికీ ఆ స్కూలుకు ప్రహరీ గోడ నిర్మించకపోవడం, సెక్యూరిటీ గార్డు నియమించకపోవడంతో అపరిచితులు స్కూల్ లోకి తరచుగా ప్రవేశిస్తున్నారని, విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థుల రక్షణ గురించి ఆందోళన చెందుతున్నారని తక్షణమే ప్రహరీ గోడ నిర్మించి , సెక్యూరిటీ గార్డు నియమాకానికి ఆదేశాలు ఇవ్వమని కోరినట్లు తెలిపారు. ఆ స్కూల్ విద్యార్థులు తీవ్ర మంచినీటి సమస్య ఎదుర్కొంటున్నారని, కొండ ప్రాంతంలో నిర్మించిన స్కూల్ భవనంలోకి తరచుగా విష సర్పాలు వస్తున్నాయని కావున మంచి నీటి సమస్య పరిష్కారానికి అదేవిధంగా విద్యార్థులు రక్షణ కోసం తగుచర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. అల్లూరి సీతారామరాజు జిల్లా భౌగోళికంగా విస్తీర్ణంలో దేశంలోనే పెద్ద జిల్లాలలో ఒకటని, ఇది అత్యంత వెనుకబడిన గిరిజన జిల్లా అని కావున ఇక్కడ చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసి గిరిజన నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి స్కిల్ డెవెలెప్మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. అల్లూరి సీతామరాజు జిల్లాను కేంద్ర ప్రభుత్వం ఆశయ (ఏస్పిరేషనల్) జిల్లాగా ఎంపిక చేసిందని, ఈ జిల్లా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం విస్తృతంగా సహకరించాలని కోరినట్లు తెలిపారు. కేంద్ర మంత్రి సమస్యలన్నింటినీ విని తగుచర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

విద్యార్థులు సామాజిక సమస్యలపై అవగాహనను కలిగి ఉండాలి

విశాలాంధ్ర-సీతానగరం : విద్యార్థినీ విద్యార్థులు సామాజిక సమస్యలపైఅవగాహన కలిగి, వారి తల్లిదండ్రులను చైతన్యం చేయాలని ఎస్సై రాజేష్ తెలిపారు. మంగళవారం నాడు మండలంలోని నిడగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రస్తుతం జరుగుతున్న లైంగిక వేధింపులపైన, సైబర్ నేరాలపైన, సామాజిక సమస్యలపై పలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మనోజ్ కుమార్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థిని విద్యార్థులు, పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రి అభివృద్ధి సలహా కమిటీ సమావేశం నిర్వహణ

విశాలాంధ్ర-సీతానగరం : మండల కేంద్రంలోని సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి అభివృద్ధి సలహా కమిటీ సమావేశంను ఎంపిపి బలగ రవనమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఆస్పత్రి అభివృద్ధి కోసం ప్రభుత్వం మంజూరు చేసిన లక్షా30 వేల రూపాయలతో చేపట్టనున్న పలు అంశాలపై చర్చించి ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి మామిడి బాబ్జి, పెదభోగిలి సర్పంచ్ తేరేజమ్మ, వైద్యులు పి.ఉషారాణి, పావని, తదితరులు పాల్గొన్నారు.
03

విద్యుత్ చార్జీలు తగ్గించి, స్మార్ట్ మీటర్ను రద్దు చేయాలి

విశాలాంధ్ర-సీతంపేట : విద్యుత్ స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, పేద ప్రజలకు పెను భారంగా మారిన ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ- అక్టోబర్18వ తేదీ జిల్లాలోని అన్ని మండల కేంద్రంలో విద్యుత్ కార్యాలయాల (సబ్ స్టేషన్ల) వద్ద ధర్నాలు చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర జిల్లా కమిటీలు పిలుపు ఇవ్వటం జరిగింది అని తెలిపారు. అక్టోబర్ 15వ తేదీ మంగళవారం సీతంపేట సిఐటియు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రెడ్డి వేణుమ మాట్లాడారు.గత మాసం రోజుల్లోనే నిత్యవసర వస్తువుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేనివిధంగా ఆకాశాన్నంటాయి. ప్రజలపై ఆర్థిక భారం పెరుగుతుంది, వీటిని అదుపు చేసే పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదు.అలాగేవిద్యుత్ ఛార్జీలు పెంచబోమంటూనే ట్రూఅప్ ఛార్జీల పేరుతో నడుస్తున్న గత రెండేళ్ళ నుంచి 20 వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై వేయడాన్ని సిపిఐ(యం) తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ట్రూఅప్ ఛార్జీల పద్ధతిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నది. జిల్లాలో గత ఏప్రిల్ నుంచి ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో నెలకి 600 బిల్లుఉన్న వాళ్లకి రూ 1000, నుండి 1200 రూపాయలు పెరిగినబిల్లులు వస్తున్నాయి, అలాగే గతంలో స్మార్ట్ మీటర్లును వ్యతిరేకించి తెలుగుదేశం ప్రభుత్వం అదే కంపెనీలతో ఒప్పందం చేసుకోవడం చాలా అన్యాయం అన్నారు. విశాఖపట్నం వంటి సిటీల్లో అమలు చేస్తున్నది. ఫోన్ రీఛార్జి లాగ ముందుగా బిల్లులు కట్టాలని ఒత్తిడి పెరుగుతున్నది.గత ప్రభుత్వ హయాంలో చేసిన నిర్ణయం మోపబడిన ఈ ట్రూఅప్ చార్జీలను ఉపసంహరించుకుంటూ రెగ్యులేటరీ కమిషన్కు తెలియజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం డిమాండ్. ఈ చార్జీలు పెరుగుదలకు వ్యతిరేకంగా ఈనెల 18వ తేదీన అన్ని మండల విద్యుత్ కార్యాలయాలవద్ద ధర్నాలు నిర్వహించాలని సిపిఐ (యం) జిల్లా కమిటీ కార్యదర్శి రెడ్డి వేణు కార్యదర్శివర్గ సభ్యులు ఎం తిరుపతిరావు మండల నియోజకవర్గ నాయకులు ప్రజలకు సిపిఐ(యం) విజ్ఞప్తి చేసింది. ఈ ప్రెస్మీట్ లో మండల నాయకులు డి. రమణ రావు, జె. శ్రీరాములు,ఎం.తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

విత్తన రకాలు కంపెనీల విషయంలో రైతులు జాగ్రత్తగా ఉండాలి

సహాయ సంచాలకులు మధుసూదన్రావు

విశాలాంధ్ర-పాచిపెంట : విత్తనాన్ని ఎంపిక చేసుకునేటప్పుడు అలాగే వివిధ కంపెనీల విత్తనాలను విత్తన ఉత్పత్తి కోసం వేసేటప్పుడు రైతులు అగ్రిమెంట్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని అన్ని రకాల డాక్యుమెంట్లను భద్రపరచుకోవాలని సాలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం మధుసూదన్ రావు అన్నారు పాంచాలి తాడూరు లో జరిగే పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడుతూ రైతులు విత్తనాలు పురుగు మందులు కొనేటప్పుడు రసీదును తప్పక తీసుకోవాలని సూచించారు సాగు ఖర్చులు దిగుబడులు పెంచే దిశగా ఆలోచనలు చేయాలని యూరియాతో వేప నూనె కలిపి చల్లుకుంటే యూరియా పనితనం పెరగడమే కాకుండా చీడపీడల ఉధృతి తగ్గుతుందని అలాగే మొక్కజొన్న పంటలు మొదటిసారిగా పిచికారి తప్పనిసరిగా వేప నూనెతోనే మొదలు పెట్టాలని సూచించారు పాంచాలి గ్రామ సర్పంచ్ గూడెపు యుగంధర్ మాట్లాడుతూ రైతులు తమ సొంత అవసరాల కోసమైనా సరే ప్రకృతి వ్యవసాయాన్ని చేయాలని కనీసం 20 సెంట్లలోనైనా ప్రకృతి వ్యవసాయం చేసి ఫలితాలు పొందిన తర్వాత పెద్ద ఎత్తున తెలిపారు. అలాగే రబీ పంటకు కావలసిన ఎరువులు ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఈ విషయంలో సహాయకునికి రైతులు తమ అవసరాలను ముందుగానే తెలియజేయాలని కోరారు. వ్యవసాయ అధికారి కే తిరుపతి రావు మాట్లాడుతూ పాత విత్తనాలను విడిచిపెట్టి కొత్త విత్తనాలు వేసుకోవాలని మినీ కిట్ రూపంలో ఇచ్చిన 3076 రకం బాగుందని ఈ సీజన్లో ఎం టి యు 13 18 రకం కూడా రైతులు వీటిని పరిశీలిస్తుండాలని కోరారు అనంతరం తమకు నువ్వులు విత్తనాలు మొక్కజొన్న విత్తనాలు సబ్సిడీ మీద ఇచ్చే విధంగా ప్రభుత్వానికి తెలియజేయాలని వ్యక్తిగత వ్యవసాయ పనిముట్లు కూడా ఇప్పించాలని రైతులు కోరారు ఈకార్యక్రమంలో ఎంపీటీసీ పాంచాలి ఉమా మహేశ్వరరావు గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీను, దినేష్ కుమార్ ప్రకృతి సేద్య యల్ వన్ తిరుపతి నాయుడు సురేష్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

నిడగల్లు, బూర్జలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర -సీతానగరం: మండలంలోని మండల వ్యవసాయ అధికారి అవినాష్ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంను నిడగల్లు, బుర్జగ్రామంలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఏడాది ఖరీఫ్లో జరిగిన ఇ-పంట నమోదు జాబితాని రైతులకు చదివి వినిపించారు. ఇ పంట నమోదులో రైతులు ఏఏ పంటలు వేశారోఎంత విస్తీర్ణంలో వేశారు ఆధార్ నంబర్ సరిపోయిందా లేదా, అలాగే రైతు సాగు చేస్తే సాగుదారు వివరాలు నమోదు అయ్యాయి లేదా అన్ని సరిపోయాయా ఏమైనా మార్పులు ఉంటే గ్రామసభలు ద్వారా సరిచేసుకోవాలని తెలియ చేసారు. పొలం పిలుస్తుందిలో భాగంగ రైతులకు రబీ పంటలు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సర్పంచ్లు, ఎంపీటీసీలు, ఏపీసీఎస్ స్టాఫ్, రైతులు పాల్గొన్నారు.

కాఫీ కార్మికుల సమస్యలపై స్పందించండి

కాఫీ కార్మిక సంఘం అధ్యక్షురాలు కనకవల్లి

విశాలాంధ్ర-చింతపల్లి : కాఫీ కార్మికుల సమస్యల మీద కాఫీ యాజమాన్యం స్పందించ కుంటే సమ్మె తప్పదని, కాఫీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు యస్, కనకవల్లి అన్నారు. కాఫీ కార్మికులు, క్షేత్రస్థాయి సిబ్బందితో కలిసి మంగళవారం ఏపీఎఫ్డీసీ చింతపల్లి డివిజనల్ మేనేజర్ కార్యాలయానికి వెళ్లి మేనేజర్ అందుబాటులో లేకపోవడంతో ఆఫీస్ సిబ్బందికి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని, కాఫీ కార్మిక సంఘం జిల్లా గైడెన్స్ బాధ్యులు, గడుతూరి సత్యనారాయణ తో కలిసి సమర్పించారు, యాజమాన్యం స్పందించాలని, కనకవల్లి, సత్యనారాయణ డిమాండ్ చేశారు, పెరుగుతున్న ధరలకనుగుణంగా రోజువారీ జీవన ప్రమాణానికి ఏపీ ఎఫ్డిసి ఇస్తున్న కూలి సరిపోవటం లేదని అభిప్రాయపడ్డారు, కాఫీ తోటలు చాలా బలహీనంగా ఉన్నాయని, తోటల సంరక్షణ కోసం యాజమాన్యం నడుం బిగించాలని కోరారు, ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయి సిబ్బంది, ప్లాంటేషన్ వర్కర్స్, నాగేశ్వరరావు, పాపారావు, రాజారావు, మోరి గిరి, శివ, హార్మోగం, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలతో జంతువులను వేటాడడం నేరం : సీఐ



విశాలాంధ్ర-మారేడుమిల్లి : మారేడుమిల్లి మండలంలోని బోదులూరు గ్రామంలో మారేడుమిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ తీగలను అమర్చి అడవి జంతువులను వేటాడరాదన్నారు. విద్యుత్ తీగలు వేటాడడానికి ఎవరైనా ప్రయత్నిస్తే తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ప్రజలకు కోరారు. ఎవరైనా విద్యుత్ తీగలు అమర్చి అడవి జంతువులను వేటాడితే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. విద్యుత్ తీగలు అమర్చడం వల్ల కొండపోడు రైతులు రాత్రి సమయంలో జంతువులను తరిమే క్రమంలో తీగలు తగిలి చనిపోయే ప్రమాదం ఉందన్నారు. అంతేకాకుండా గ్రామాల్లోని యువకులు గంజాయి వంటి మాదకద్రవ్యాల నిర్మూలనకై కృషి చేయాలన్నారు.. ఎవరైనా గంజాయి సరఫరా చేస్తున్నట్లు తెలిస్తే మా దృష్టికి తీసుకురావాలని వారికి పిలుపునిచ్చారు. ఈ మధ్యకాలంలో ఎక్కువగా సైబర్ క్రైమ్ నేరాలకు యువతి యువకులు ఎక్కువగా బలవుతున్నారని అలాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. ఎవరైనా అనుమానితులు మీయొక్క ఆధార్ కార్డు బ్యాంక్ డీటెయిల్స్ చెప్తే నగదు జమ చేస్తానంటే అలాంటి వాటిని నమ్మకుండా ఉండాలన్నారు. అలాంటి కాల్స్ పై అప్రమత్తంగా ఉండి పోలీసు వారిని సంప్రదించాలన్నారు. సారా తయారీకి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుని వారిని అరెస్టు చేసి కోర్టు ముందు హాజరు పరుస్తామన్నారు. దీనిని గ్రామ ప్రజలు దృష్టిలో పెట్టుకొని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మారేడుమిల్లి ఎస్ఐ ఎన్ రాము నాయుడు, అధికారులు, గ్రామస్తులు యువతి యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన



విశాలాంధ్ర-సీతంపేట : స్థానిక ఏపీఆర్ గర్ల్స్ బాలికల కళాశాలలో సబ్ ఇన్స్పెక్టర్ అమ్మనరావు ఆధ్వర్యంలో వివిధ చట్టాలపై బాలికలకు అవగాహన కల్పించారు. ఫోక్సో చట్టం, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలు వాడకం, ఈవ్ టీచింగ్, వంటి చట్టాలపై విద్యార్థునులు అవగాహన పెంచుకోవాలని పోలీస్ సిబ్బంది అవగాహన కల్పించారు ఎవరైనా అపరిచిత వ్యక్తులు మీ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్లయితే తక్షణమే ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా పోలీసులు ఆశ్రయించాలని తెలిపారు.

పారిశుధ్యంతోనే డెంగ్యూ అరికట్టవచ్చు

విశాలాంధ్ర-కురుపాం : పారిశుధ్యంతోనే డెంగ్యూ వ్యాధిని అరికట్ట గలమని జిల్లా సహాయ మలేరియాధి కారి సూర్యనారాయణ అన్నారు. కురుపాంలో ఇటీవల డెంగ్యూ వ్యాధికి గురైన వారిని మంగళవారం జిల్లా సహాయ మలేరియాధికారి సూర్య నారాయణ, జిల్లా కన్సల్టెంట్ రామచంద్రతో కలిసి సందర్శించారు. వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. మనం నివసిస్తున్న ఇంటి ఆవరణలో ఏ విధమైన నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, అప్పుడే మలేరియా, డెంగ్యూ లాంటి జ్వరాలకు దూరంగా ఉండగలమని ఆయన ఉద్ఘ టించారు. గృహ సందర్శనలో తటస్థ పడిన ప్రతీ కేసును ఆన్లైన్లో అప్లోడ్ చేసి తగిన చికిత్సను అందించాలని క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో సబ్ యూనిట్ పర్యవేక్షకులు కె.రాధాకృష్ణ, ఎంటీఎస్ ఆదినారాయణ, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక శ్రద్ధతో బోధించాలి

విశాలాంధ్ర-బలిజిపేట : పదవ తరగతిలో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక శ్రద్ధతో బోధించాలని బలిజిపేట మండల విద్యాశాఖ అధికారి 1, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అడాప్షన్ ఆఫీసర్ సామల సింహాచలం అన్నారు. మంగళవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. పదో తరగతి విద్యార్థినీ, విద్యార్థుల తరగతులకు వెళ్ళి ఆయా సబ్జెక్టులలో విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. విద్యార్థులు ఎంతవరకు అవగాహన చేసుకున్నదీ పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అనంతరం వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారు ప్రగతి సాధించేలా ప్రతీ సబ్జెక్ట్ ఉపాధ్యాయుడు తగిన ప్రణాళికతో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. టీచర్ డైరీ, పాఠ్య ప్రణాళికలు అకడమిక్ కేలండర్ ప్రకారం సిద్ధం చేసుకుని, వాటిని తరగతి గదిలో అమలు చేయాలని టీచర్లకు మార్గ నిర్దేశనం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పి శ్రీనివాస రావు, స్టాఫ్ సెక్రటరీ ఎం పైడపు నాయుడు ఇతర ఉపాధ్యాయులు,విద్యార్థులు ఉన్నారు.

అమెజాన్ డాట్ ఇన్లో 'ఫెస్టివ్ గిఫ్టింగ్ స్టోర్'

విశాలాంధ్ర-పాడేరు : పండగల సమయంలో బహుమతులు కోసం అమెజాన్ డాట్ ఇన్లో కావలసిన అన్నీ ఒకేచోట లభించేలా 'ఫెస్టివ్ గిఫ్టింగ్ స్టోర్ అందుబాటులోకి తీసుకువచ్చింది. ఫెస్టివ్ గిఫ్టింగ్ స్టోర్ షాపింగ్పై రూ.200 క్యాష్ బాక్ వరకు పండగ బహుమతిపై 50 శాతం వరకు తగ్గింపు అమెజాన్ డాట్ ఇన్ అందిస్తోంది. ఈ సీజన్లో ప్రముఖ పండగ ఎంపికలపై కూపన్ సబ్ స్క్రిప్షన్స్తో అదనంగా 10శాతం వరకు తగ్గింపును పొందవచ్చు. ఫూల్, 4700 బీ సీ, ఈట్ బెటర్ కో, గెండా ఫూల్, గో దేశీ వంటి ప్రీమియం బ్రాండ్స్ నుండి విస్తృత శ్రేణి ఎంపికలో ఈ ఆఫర్లు కనుగొనవచ్చు. బహుమతుల అవసరాల కోసం వేగవంతమైన నమ్మకమైన డెలివరీని అందిస్తున్నట్టు అమెజాన్ డాట్ ఇన్ ప్రతినిధి చెప్పారు.

ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలి

విశాలాంధ్ర-అనంతగిరి : ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రోటో కాల్ తప్పని సరిగా పాటించాలని మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ మదీనా తెలిపారు. ప్రభుత్వాలు మారిన ప్రస్తుతం అధికారంలో ఉన్న నాయకులు మాత్రం మారలేదని దానికి అందరూ గుర్తించాలనే ప్రభుత్వ కార్యక్రమాలకు తప్పనిసరిగా పార్టీలతో సంబంధం లేకుండా నా ప్రోటోకాల్ పాటించాలని ఆయన కోరారు.

ముఖ్యంగా ఈ విషయంపై మండలశాఖ అధికారులు కిందిస్థాయి అధికారులకు దిశా నిర్దేశం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు మంగళవారం నాడు చిలకలగేడ్డ పంచాయతీ దాసరి తోట గ్రామంలో పల్లి పండగ కార్యక్రమానికి అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులను ఆహ్వానించకపోవడం పై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రజాప్రతినిధులకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న లేకపోయినా ప్రస్తుతం పదవులు అలాగే ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు సిబ్బంది తప్పనిసరిగా ప్రోటోకాల్ పాటించి అందర్నీ ఒకేలా చూడాలని కోరారు.

సీతానగరంలో పైడితల్లి అమ్మవారికి పూజలు

విశాలాంధ్ర-సీతానగరం : మండల కేంద్రంలోని సుంకరవీధిలో గల పైడితల్లి అమ్మవారికి మంగళవారం నాడుపూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని భక్తి శ్రద్ధలతో పూజలుచేసి మంచి జరగాలని కోరుకున్నారు. జిల్లాప్రజల ఆరాధ్య దైవంగా పైడితల్లిమ్మను ప్రార్థించడం వలన అందరికీ మంచి జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు పిన్నింటి రామారావు తెలిపారు.

పల్లె పండుగ కార్యక్రమం

విశాలాంధ్ర-ఎటపాక : మండలం గన్నవరంలో మంగళవారం పల్లె పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహించే సిమెంటు రోడ్లు పనులు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కంటె రాజు, సెక్రటరీ స్వాతి దేవి, ఈసి బాలాజీ నాయక ఫీల్డ్ అసిస్టెంట్ సీతారామ, డిజిటల్ అసిస్టెంట్ అశోక్, వేటనరీ రామ్ ప్రసాద్, వెల్ఫేర్ జయ, శ్రీకాంత్, రామ్ ప్రసాద్ పాల్గొన్నారు.

జిఓ నంబర్ 114 అమలుచేసి అధ్యాపకుల్ని క్రమబద్ధీకరించాలి

విశాలాంధ్ర-కురుపాం : గత ప్రభుత్వం పరిపాలనలో ఇచ్చిన జిఓ నంబర్ 114 అమలు చేసి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు లను క్రమబద్ధీకరణ చేయాలని స్థానిక జూనియర్ కళాశాలలో వేడుకోలు కార్యక్రమం నిర్వ హించారు. ప్రభుత్వాలు ఒప్పంద అద్యాపకులను ఆశపెట్టి ఊగిసలాట ఆడుతూ నిర్లక్ష్యంతో వ్యవహరించటం భావ్యం కాదని అన్నారు.

నాటు సారా బట్టిపై పోలీసుల దాడి

700 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

విశాలాంధ్ర-గంగవరం : మండలంలోని బయన పల్లి రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో నాటు సారాబట్టిపై దాడి చేసి సుమారు 700 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి ఐదు లీటర్ల సారాతో అంగర అంజిబాబు అనే వ్యక్తిని అదుపులోనికి తీసుకున్నట్లు ఎస్సై డి.భూషణం తెలిపారు. ఈ దాడిలో తమ సిబ్బంది పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

విద్యార్థులకు గంజాయి నిర్మూలనపై అవగాహన

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : రాజవొమ్మంగి పోలీసులు మంగళవారం ప్రభుత్య జూనియర్ కాలేజ్, జడ్డంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గంజాయి వలన కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ సన్యాసినాయుడు మాట్లాడుతూ విద్యార్థులు ఎవరు గంజాయి సేవించడం, రవాణా చేయడం, అలాగే గంజాయి పండించడం లాంటి పనులు చేయరాదని తెలిపారు. మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగి సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు గంజాయి నివారణకు సంబందించిన స్వచ్ఛ సంకల్పం కర పత్రాలు పంచి, గంజాయి నివారణ ప్రతిజ్ఞ చేయించమని, గంజాయికి సంబదించిన ఎటువంటి సమాచారం తెలిసిన, గంజాయి నివారణ విభాగం నెంబర్ 9381123100, ఎస్సై రాజవొమ్మంగి 9440900765, సీఐ రాజవొమ్మంగి 9440900764 నంబర్సకి వెంటనే తెలియజేయలని కోరారు. అలాగే కాలేజీలో ఈవెటిజింగ్‌కు పాల్పడిన, రాష్ డ్రైవింగ్ చేసిన కఠిన చర్యలు తీసుకొంటామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాజవొమ్మంగి ఎస్సై నరసింహమూర్తి, జడ్డంగి ఎస్సై చిన్నబాబు,సిబ్బంది పాల్గొన్నారు.

సమాజాభివృద్ధే ధ్యేయంగా 'మనం సేవా సొసైటీ'

ఎంఈఓ పనసల ప్రసాద్

విశాలాంధ్ర-చింతపల్లి : సమాజాభివృద్ధి ధ్యేయంగా మనం సేవా సొసైటీ ముందుకు సాగుతుందని మండల విద్యాశాఖ అధికారి మనసాల ప్రసాద్ అన్నారు. అల్లూరి జిల్లా చింతపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మనం సేవా సొసైటీ సొంత నిధులతో విద్యార్థులు చేతులు కడుక్కునేందుకు అవసరమైన నీటి ట్యాప్ లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్ చేతుల మీదుగా ఆ ట్యాప్‌లను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం సేవా సొసైటీ చేస్తున్న సేవలను అభినందించారు ఈ టాప్స్ అనేవి పిల్లలకి ఎంతో ఉపయోగపడతాయని ఈ సందర్భంగా మనం సేవా సొసైటీ చైర్మన్ గౌతమ్ నరేంద్ర మహర్షి ని ఆయన అభినందించారు. చిన్న వయసులోనే ఇటువంటి సేవా దృక్పథం కలిగి ఉండడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అప్పారావు ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

మత్తు పదార్థాలను వీడండి... బంగారు భవిష్యత్తుకు బాటలు వేయండి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : మత్తు పదార్థాల జోలికి వెళ్ళొద్దని, ఆరోగ్యానికి, బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని స్థానిక ఎస్సై సంతోష్ కుమార్ సూచించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి.రాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు మత్తుపదార్థాలపై అవగాహన కార్యక్రమం మంగళవారం స్థానిక ఎస్సై సంతోష్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి ఆలోచనతో ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో తమ బంగారు భవిష్యత్తుకు పునాదిలోనే బాటా వేసుకున్నట్లయితే ఉన్నత శిఖరాలను అధిరోహి స్తారని కన్న తల్లిదండ్రుల కలలను నెరవేర్చే గొప్పవారవుతారని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో తమ లక్ష్యాలను చేరుకొని గొప్ప ఉద్యోగాలలో ఉంటారని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ఎకనామిక్స్ లెక్చరర్ ఎస్ సాయి రమణ, తెలుగు లెక్చరర్ శివప్రసాద్, జూనియర్ కళాశాల అధ్యాపకులు, జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం. సిహెచ్ .బాబురావు, పాఠశాల సిబ్బంది ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టోకూరు పంచాయతీలో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర-అనంతగిరి : టోకూరు పంచాయతీలో సర్పంచ్ కిల్లో మోస్య ఆదోర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏఓ ఉమామహేశ్వరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పొలం పిలుస్తుంది ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశం రైతులు పెట్టుబడి తగ్గించి దిగుబడి పెంచి రైతులకు లాభం వచ్చే విధంగా చెయ్యడం జరుగుతోందని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వ్యవసాయ చెయడానికి యంత్రాలు కూడా పంపిణీ చెయ్యడం జరుగుతోందని రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు మీకు ఎలాంటి సమస్యలు ఉన్న ఎగ్రికల్చర్ అసిస్టెంట్ లేదా నన్ను సంప్రదించాలని సూచించారు ఈ సందర్భంగా సర్పంచ్ కిల్లో మోస్య మాట్లాడుతూ ఇప్పటి వరకు చాలా మంది రైతులకు పిఎం కిషన్ రైతు భరోసా రావడం లేదని వారి అందరికీ పిఎం కిషన్ రైతు భరోసా వర్తింప చేయాలని కోరారు పవర్ టీలార్ పీ. టి. జి వారితో పాటు గిరిజ రైతులు అందరికీ ఇవ్వాలని కోరారు అనంతరం కిల్లో హరి పొలం పరిశీలించారు ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ సారా దొన్ను టీడీపీ నాయకులు కిముడు కళరాజు చిన్నయ్య ఎగ్రికల్చర్ అసిస్టెంట్ ఉష సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హ్యూబాక్ గ్రూప్ కొనుగోలు కోసం డెఫినిటివ్ ఒప్పందం కుదుర్చుకున్న సుదర్శన్ కెమికల్

విశాలాంధ్ర-పాడేరు: జర్మనీకి చెందిన హ్యూబాక్ గ్రూప్ యొక్క అసెట్, షేర్ల కొనుగోలుకు సంబంధించి డెఫినిటివ్ ఒప్పందం కుదుర్చుకున్నట్లు సుదర్శన్ కెమికల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఎస్‌సీఐఎల్) వెల్లడించింది. ఎస్‌సీఐఎల్ కార్యకలాపాలు మరియు హ్యూబాక్ సాంకేతిక సామర్థ్యాల కలయికతో ఈ వ్యూహాత్మక కొనుగోలు ఒప్పందం ఒక అంతర్జాతీయ పిగ్మెంట్ కంపెనీ ఏర్పాటుకు దోహదపడుతుంది. కొనుగోలు అనంతరం సంయుక్త కంపెనీకి అత్యంత నాణ్యమైన ఉత్పత్తులకు సంబంధించి విస్తృతమైన పిగ్మెంట్ పోర్ట్‌ఫోలియో ఉంటుంది. అలాగే యూరప్ మరియు అమెరికాలతో పాటు ప్రధాన మార్కెట్లలో కార్యకలాపాలు ఉంటాయి. ఇది ఎస్‌సీఐఎల్ ప్రోడక్ట్ పోర్ట్‌ఫోలియోను మెరుగుపరుస్తుంది. విస్తృతంగా కస్టమర్లను సమకూరుస్తుంది. అలాగే అంతర్జాతీయంగా 19 సైట్లలో కార్యకలాపాలను విస్తరించేందుకు తోడ్పడుతుంది.

నూతన తహసిల్దార్‌గా సరస్వతి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా వి ఆర్ పురం మండల తహసీల్దార్ (మెజిస్ట్రేట్)గా వై.సరస్వతి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆమె గోకవరం మండలంలో విధులు నిర్వర్తిస్తూ బదిలీలలో భాగంగా వి.ఆర్.పురం మండల తహసీల్దార్‌గా విధులు చేపట్టారు. తహసీల్దార్ కు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

డిస్లెక్సియాపై అవగాహన

విశాలాంధ్ర-కురుపాం : జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు కురుపాం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో (DYSLEXIA AWARENESS) ర్యాలీ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమం ముఖ్య ఉద్దేశం తెలిపారు. నిర్దిష్ట అబ్యాస వైకల్యాలపై అవగాహన కల్పించి పిల్లలలో పురోఅభివృద్ధిని పెంచడం కోసం ర్యాలీని నిర్వహించారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఐఈఆర్టీ ఎం.గౌరిశ్వరి పాల్గొనడం జరిగింది.

మాదకద్రవ్యాలు, ఈవ్ టీజింగ్‌పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-గంగవరం : స్థానిక జూనియర్ కళాశాలలో ఎస్సై డి.భూషణం మాదకద్రవ్యాలు, ఈవ్ టీజింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. అలాగే ఈవ్ టీజింగ్ లకు దూరంగా ఉండాలన్నారు. చదువుకునే దశలో మంచి అలవాట్లను అలవర్చుకోవాలని అవే మన జీవితానికి మంచి మార్గాన్ని చూపిస్తాయని ఆయన అన్నారు. గంజాయి, మద్యం, ధూమపానం వంటివి అలవర్చుకోకూడదన్నారు. కష్టపడి చదివి జీవితంలో మంచి స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. తోటి విద్యార్థులతో స్నేహభావంతో మెలగాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ కాలేజీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మౌలిక సౌకర్యాలపై రెండు రోజుల పాలకవర్గానికి శిక్షణ

విశాలాంధ్ర - డుంబ్రిగూడ : మండలంలోని గ్రామ పంచాయతీల పరిధిలోనీ అన్ని గ్రామాలకు మౌలిక సౌకర్యాలపై పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచులకు, వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని స్థానిక ఎం. ప్రేమ సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం స్థానిక విలేకరులతో ఈనెల 17, 18న మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో రెండు రోజులపాటు పంచాయతీ పాలకవర్గ సభ్యులకు శిక్షణ ఇవ్వనున్నామని చెప్పారు. పంచాయతీ పరిధిలోని గిరిజన గ్రామాల్లో వీధి దీపాల నిర్వాహణతోపాటు సంబంధిత బిల్లుల ప్రక్రియకు భాగస్వాములై ప్రభుత్వ ఆదాయానికి ఆదాయం వచ్చేలా పంచాయతీ పాలకవర్గ సభ్యులు కృషి చేయాల్సి ఉండడంపై శిక్షణ ఇస్తున్నామని, పాలకవర్గ వార్డు సభ్యులతోపాటు ఉప సర్పంచులు శిక్షణలో పాల్గొవాలని ఆయన కోరారు.

ఎటపాక సచివాలయానికి రూ.2లక్షల ఖరీదైన ట్రక్‌ను జమాల్ ఖాన్ అందజేత

విశాలాంధ్ర-ఎటపాక : ఎటపాక సచివాలయానికి రెండు లక్షల రూపాయల విలువ చేసే ట్రక్కును జేకే సిటీ ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ మంగళవారం సచివాలయ సిబ్బందికి అందజేశారు. ఇటీవల సచివాలయ పరిసర ప్రాంతాల్లో ట్రాక్టర్కు ట్రక్కు లేని కారణంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం ఇబ్బందిగా ఉందని తమ సచివాలయానికి ఒక ట్రక్కును అందజేయాలని గతంలో ఏటపాక పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు జమాల్ ఖాన్ను కోరగా తాను ట్రక్కును కొనుగోలు చేసి సచివాలయం వారికి అందజేశారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటిస్తూ పరిసరాలను ఆరోగ్యవంతంగా ఉండేలా చూసుకోవాలని కేవలం ప్రభుత్వ అధికారులు మాత్రమే కాకుండా ప్రజలు కూడా సహకరిస్తూ స్వచ్ఛభారత్ అనే మంచి కార్యక్రమానికి తన వంతు సహాయంగా ఈ ట్రక్కును అందజేయడం జరిగిందని అందరి ఆరోగ్యమే మనందరి కర్తవ్యమని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కారావెంకటేశ్వర్లు, సచివాలయ ఈవో పద్మావతి, జెకె సిటీ సభ్యులు జావేద్, జహెూర్, రాచూరి చంద్రశేఖర్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీల ఆరోగ్యం, సురక్షిత ప్రసవమే లక్ష్యంగా కృషి చేయాలి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.విజయపార్వతి



విశాలాంధ్ర-వీరఘట్టం/గరుగుబిల్లి : గర్భిణీల ఆరోగ్యం, సురక్షిత ప్రసవమే లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.విజయపార్వతి స్పష్టం చేశారు. ఈమేరకు వీరఘట్టం, రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు,ఓపీ,మందుల రికార్డులను పరిశీలించారు.సీజనల్ వ్యాదులతో ఆసుపత్రికి ప్రతీ రోజూ ఎంతమంది వస్తున్నారు,అందజేస్తున్న వైద్య సేవల వివరాలపై ఆరాతీసి క్షేత్ర స్థాయిలో జ్వరాలు, డయేరియా ప్రభావం ఎక్కడైనా ఉందా అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మందులు, వ్యాక్సిన్ నిల్వల లభ్యతను పరిశీలించి అన్ని పాఠశాలలో ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పిహెచ్సి లో కాన్పు జరిగి వార్డులో ఉన్న తల్లి,బిడ్డ ఆరోగ్య స్థితి పరిశీలించారు. గర్భిణీల రిజిస్ట్రేషన్ త్వరగా జరిపి సత్వరమే అన్ని ఆరోగ్య తనిఖీలు,పరీక్షలు నిర్వహించాలన్నారు. హైరిస్క్ గర్భిణీలు గుర్తించి ప్రసవం పూర్తయ్యేవరకు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు.పిహెచ్సి లో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు.లేబర్ రూం తనిఖీ చేసి కాన్పుల రిజిస్టర్ పరిశీలించారు. వైద్య,అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేసి గర్భిణీలలో రక్తహీనత నివారణకు కృషి చేయాలన్నారు. పిహెచ్సిలో పాముకాటు, కుక్క కాటు,ఇతర అత్యవసర చికిత్సకు ప్రాథమికంగా అవసరమైన మందులు, పరీక్షలు సిద్ధంగా ఉండాలన్నారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు ఆరోగ్య పరంగా సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో వీరఘట్టం వైద్యాధికారులు డా.ఉమామహేశ్వరి, డా.ప్రదీప్, రావివలస వైద్యాధికారి డా. కీర్తి, డెమో యోగీశ్వరరెడ్డి, ఈఓ జగన్నాథరావు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఘనంగా పల్లె పండగ వారోత్సవాలు

ఎంపీపీ అనూష దేవి, ఎంపీడీవో ఆశాజ్యోతి, సర్పంచ్ పుష్పలత

విశాలాంధ్ర-చింతపల్లి : మండలంలోని చింతపల్లి, చౌడుపల్లి పంచాయతీలలో పల్లె పండగ వారోత్సవాలలో భాగంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసుకోవడం జరిగిందని ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు. మంగళవారం చింతపల్లి, చౌడుపల్లి పంచాయతీలలో వివిధ పనులకు స్థానిక సర్పంచ్ పుష్పలత, ఎంపీడీవో ఆశాజ్యోతి లతో కలిసి ఆమె భూమి పూజ చేశారు. ముందుగా చింతపల్లి పంచాయతీలోని ఎస్‌డబ్ల్యూపీసీ దగ్గర బోర్ వెల్, అంతర్ల గ్రామంలో కమ్యూనిటీ సోక్ పిట్, చౌడుపల్లి పంచాయతీ లలో వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, కమ్యూనిటీ సోక్ పిట్ లకు భూమి పూజ కార్యక్రమం చేసిన ఎంపీపీ కోరాబు అనూష దేవి, ఎంపీడీ ఓ ఆశా జ్యోతి, సర్పంచ్ దురియ పుష్పలత, ఎంపీటీసీ సభ్యురాలు చిందాడ జయ లక్ష్మీ, ఈఓపి ఆర్ డి శ్రీనివాసరావు, మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓ లక్ష్మీనారాయణ మూర్తి, ఎన్డీఏ కూటమి పార్టీలకు చెందిన నాయకులు పూర్ణ చందర్ రావు, వంతల బుజ్జిబాబు, లక్కోజు నాగభూషణం, ఆంద్రాపు లక్ష్మణ్, రీమల ఆనంద్, మంగులు, వీర వెంకట్, కిముడు కృష్ణమూర్తి (పండు) సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాకుబెడ్డ గ్రామంలో పొలం పిలుస్తోంది



విశాలాంధ్ర-ముంచింగిపుట్టు : మండల పరిధిలో గల దూడి పుట్టు పంచాయతీ కేంద్రంలో పెదకూడా పంచాయతీ బాకుబెడ్డ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించామని వ్యవసాయ శాఖ అధికారి ఏ.శ్రీనివాస బాబు నిర్వహించడం జరిగింది తెలిపారు ఈ కార్యక్రమాన్ని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ అధిక దిగుబడులను పొందుటకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించవలసిన ఆవశ్యకత కూరగాయలు పండించే విధానాలు, కూరగాయ మొక్కలు నాటే ముందు లోతు దుక్కులు చేసుకోవాలి, వేప పిండి పశువుల గెత్తంతమ పాలల్లో కలిపి జల్లుకోవాలి, నారు పోసిన తరువాత బోదే-సాల్ల పద్ధతి లో నారు పొలం లో నాటుకోవాలి కూరగాయల పంటల్లో కాయ తొలుచు పురుగు నివారణకు పంట శానిటేషన్ చేయాలి. రసం పీల్చు పురుగుల నివారణకు పసుపు, నీలి రంగు జిగురు అట్టలు ఎర పంటలు గా బంతి ఆవాలు వేసుకోవాలి పంట మార్పిడి చేసుకోవాలి మరియు నాణ్యమైన విత్తనాలు ఎంచుకోవాలి. మేలైన పశు సంపద అభివృద్ధి పోషణ పద్ధతులు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దోంబుదర్ సూపర్ సర్పంచ్ శివ ఉద్యానవన అధికారిణి శరణ్య మాధురి పశు సహాయ వైద్య అధికారి జెవిఓ అనురాధ గ్రామ ఉద్యాన సహాయకులు మోహన్‌రావు గ్రామ పశు వైద్య సహాయకులు రామయ్య గ్రామ ప్రకృతి వ్యవసాయ సహాయకులు పరశురామ్ ప్రకృతి వ్యవసాయ యూనిట్ బాధ్యులు రాజా రావు ఉప సర్పంచ్ హరి ప్రసాద్ ఉద్యానవన అధికారిణి శరణ్య మాధురి సహాయ పశు వైద్య అధికారి యమున గ్రామ ఉద్యాన సహాయకులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.